# మిష్టర్ హడావిడి

**భీమరాజు వెంకటరమణ**

అతగాడు రోజూ ఆఫీసుకెళ్ళాలంటేనే ఇల్లు పీకి పందిరెయ్యడం లాంటిది. భార్య సుశీలమ్మ, కుమారుడు మధు, కోడలు స్వాతి, కాసేపు కలిసి కాసేపు విడివిడిగా పరుగులు తీస్తూ అప్పుడప్పుడూ ఒకరినొకరు గుద్దుకుంటూ మరీ కావలసినవి అతనికి అందించడం, అతను ఆఫీసుకు వెళ్ళాక ముగ్గురూ అలసిపోయి కుర్చీల్లో కూలబడి ఒక గంటైనా సేద తీరటం ఆ ఇంట్లో పరిపాటి. అలాంటిది ఆ రోజు అతను అంటే హనుమంతరావు ఊరు ప్రయాణం. ఇక ఆ ఇంట్లో పరిస్థితి వేరే చెప్పాలా?

ఆయన వెళ్ళవలసింది సముద్రాలు దాటి మరీ ప్రయాణం చేసే ఏ అమెరికాకో కాదు- విజయవాడ నుండి వరంగల్ దాకానే. ఇమిగ్రేషన్ కస్టమ్స్ లాంటివి పాటించడానికి వెళ్ళేది విమానంలోనూ కాదు- కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో. అదీ మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో. కానీ ఉదయం ఏడు గంటలకే హడావిడి మొదలు.

"ఏమేవ్! నిన్నే! బాత్రూంలో బక్కెట్ ఏది? ఇక్కడ ఉండాల్సింది ఎక్కడికి పోయింది?" హనుమంతరావు కేకలు మొదలైనాయి.

వెంటనే అందుకుంది భార్య సుశీలమ్మ "ప్రాణముండి ఇంకా ఎంతో కొంత జవసత్వాలు ఉన్నాయనుకునే మేమే ఎక్కడికి పోలేక, అసలు ఎక్కడికి పోవాలో ఆలోచించే బుర్రలే లేక ఈ ఇంట్లో ఇరుక్కుపోయాం, పాపం జడపదార్థాలు ఆ బక్కెట్ చెంబు ఎక్కడికెళతాయండీ?, కోడలు వేడినీళ్ళు పెట్టి తెస్తుంది కాసేపు ఓపిక పట్టండి" అంది వెటకారంగా.

**కథ**

"ప్రొద్దుటే మొదలుపెట్టావా నీ వంకర మాటలు? సరేగాని! వెళ్ళి టిఫిన్ పని చూడు, మళ్ళీ తొందర పెట్టాననంటావ్" అన్నాడు.

"తొందర పెట్టడం కాక మరేమిటండీ! క్రిష్ణా ఎక్స్‌ప్రెస్ ఎప్పుడో మధ్యాహ్నం ఒంటిగంటకు. ఇప్పుడు టైము ఏడు. అయినా మీ సంగతి మాకు బాగా తెలుసుగాబట్టి అబ్బాయిని హోటల్ నుండి టిఫిన్ తెమ్మని ఇందాకనే పంపించా, అదిగో కోడలు వేన్నీళ్ళు పెట్టింది వెళ్ళి స్నానం చేసి రండి" అని చిన్నగా వెళ్ళి కుర్చీలో కూర్చుంది సుశీలమ్మ.

"అదేమిటే అలా కుర్చీలో కూలబడ్డావ్. నీకు తెలుసుగా నాకు ఆ ప్లాట్‌ఫామ్ తిండి నచ్చదని? పులిహోర పెరుగన్నాలు కాకుండా కాస్త అన్నం వండి పప్పు కలిపి ఒక బాక్సులో పెట్టు. రాత్రి చెప్పింది మరచిపోయావా? నేను ఇక్కడనుండి పదకొండు గంటలకే బయలుదేరాలి. గవర్నర్‌పేటకెళ్ళి నగల షాపులో మా బాస్ తాలూకు నెక్లెస్ డెలివరీ తీసుకొని మరీ స్టేషనికి వెళ్ళాలి. ప్రతి పనికి కాస్త ముందుండటమనేది నా పాలసీ. మీరేమో హడావిడి చేస్తున్నానంటారు! టైమ్‌సెన్స్ అంటే మీకీ జన్మలో తెలిసిచావదు" అంటూ ఫాట్ మని బాత్‌రూమ్ తలుపు వేసుకున్నాడు హనుమంతరావు.

"ఓరి భగవంతుడా! ఈయనకి హైరానా అయినా తగ్గించు! లేదా నాకు బ్రహ్మచెముడైనా ప్రసాదించు స్వామి" అంటూ వంట గదివైపు నడిచింది సుశీలమ్మ.

స్నానాదులు కానిచ్చిన తరువాత పూజలో కూర్చున్న హనుమంతరావు "ఏమేవ్? ఇక్కడ నూనెసీసా ఏది? వత్తులు, అగ్గిపెట్టె ఎక్కడ?" అన్నాడు అన్ని వైపులా గాబరాగా చూస్తూ.


"దీపపు కుందిలో నూనె పోసి ఒత్తులేసి మరీ పెట్టాను అగ్గిపెట్టె కూడా ప్రక్కనే పెట్టాను నిదానంగా చూడండి కనబడుతుంది" అన్నది.

సరేలే! నీ పని త్వరగా కానియ్యి! "శుక్లాంబరధరం విష్ణుం" ఏమేవ్! మొన్నీ మధ్య కుట్టుంచుకున్న కొత్త ప్యాంటు షర్టు బ్యాగులో పెట్టమన్నా పెట్టావుగా? అలాగే నా సెల్ చార్జింగ్ పెట్టు".

"రాత్రి పదిసార్లు చెప్పారు కదండీ! అప్పుడే మీ బ్యాగులో సర్దిపెట్టేసా! సెల్ చార్జింగ్ ఇదుగో ఇప్పుడే పెడుతున్నా".

"శశివర్ణం చతుర్భుజం" మధు చెయిర్‌కార్ టికెట్ రిజర్వు చేసుంటాడు అది కూడా నా బ్యాగ్ సైడ్ ప్యాకెట్‌లో పెట్టండి".

"టికెట్ మీ బ్యాగ్‌లో పెట్టమని





ఆయన చెబితేను నేను పెట్టేసాను మామయ్యా" కోడలి స్వరం.

"ప్రసన్నవదనం ధ్యాయేత్" నాలుగు ఇడ్లీలు తేవడానికి గుంటూరో గుడివాడో వెళ్ళాడేమిటే! నీ సుపుత్రుడు?"

"వచ్చేసా నాన్నా! మీరు పూజ కానిచ్చి రండి ఈ లోగా నేను టిఫిన్ ప్లేటులో పెట్టుంచుతా" కొడుకు స్వరం.

"ఆ పని నీ పెళ్ళామో నా పెళ్ళామో ఎవరో ఒకరు చేస్తారుగా నీ, ముందు స్కూటర్లో పెట్రోలు ఉందో లేదో చూడు లేకుంటే త్వరగా వెళ్ళి ఒకటో రెండో లీటర్లు కొట్టించుకురా! నన్ను నగల షాపు దగ్గర దింపి నువ్వు ఆఫీసుకెళ్ళొచ్చు "సర్వ విఘ్నోప శాంతయే".

**స్టేషన్‌కి చేరేసరికి క్రిష్ణా ఎక్స్‌ప్రెస్ బయలుదేరుటకు సిద్ధంగా ఉన్నదన్న అనౌన్స్‌మెంట్ వినబడుతోంది. హనుమంతరావు హడావిడిగా బ్రిడ్జీ ఎక్కుతున్నాడు. ఈలోగా సెల్ మ్రోగింది. భార్య స్వరం "ఏమండీ! ఎక్కడున్నారు? నెక్లెస్ తీసుకున్నారా? జాగ్రత్తగా పెట్టుకున్నారా? రైలు ఎక్కారా? హడావిడి పడకుండా జాగ్రత్తగా వెళ్ళండి" అంటున్నది.**

మరో అరగంట తరువాత హడావిడిగా టిఫిన్ చేస్తున్న భర్తతో సుశీలమ్మ "అయినా మీకెందుకండీ ఈ పరుగులు? గవర్నమెంటు ఆఫీసులో పని చేసి రిటైరయ్యారు. మధ్యాహ్నం ఇంటికొచ్చి భోంచేసి ఓ గంట విశ్రాంతి తీసుకొని మరీ ఆఫీసుకి వెళుతుండేవారు. అలాంటిది రిటైర్ అయ్యాక ప్రశాంతంగా కాలం గడపక మళ్ళీ ఈ ప్రయివేటు కంపెనీలో చేరడమేమిటి? రోజూ మీరు పరుగెత్తడం మమ్మల్ని పరిగెత్తించడం! ఏమైనా సబబుగా ఉందా చెప్పండి?" నిదానంగానే అడిగింది.

"అవును నాన్నా! నేను ఉద్యోగం చేస్తూ సంపాయిస్తున్నాను కదా? మీరు హాయిగా రెస్ట్ తీసుకోండి" గళం కలిపాడు కుమారుడు.

"ఒరేయ్ సన్నాసి! మగాడు తిరక్క చెడతాడురా! వినలేదా? నా చేత ఉద్యోగం మానిపించి నన్ను చవటను చెయ్యాలనా మీ అందరి ప్లాను? కాలు చెయ్యి ఆడినంతకాలం కష్టపడి పని చెయ్యాలనేదేరా నా ధ్యేయం" అన్నాడు ఛాతి కాస్త విరుచుకునే ప్రయత్నం చేస్తూ.

"మీ కాలు చెయ్యి ఆడటమేమోగానీ మీకు పరుగెత్తుతూ చాకిరీ చెయ్యలేక మా కాళ్ళూ చేతులూ పడిపోయేట్లున్నాయి" అందామనుకున్న సుశీలమ్మ ఎందుకనో ఆగిపోయింది. కానీ ఆమె చూపుల్లో ఆ అర్థం కనబడుతున్నది.

"ఏమిటే ఆ చూపు? ఆ నెయ్యి ఇటు తగలెయ్" అన్నాడు హనుమంతరావు.

***

:

గంట పదిన్నర కావస్తోంది. ప్రయాణానికి తయార్రై బయలుదేరిన భర్తతో "అన్నీ సరిగా సర్దుకున్నారో లేదో ఒకసారి చూసుకోండి. ఒకసారి ఇదే క్రిష్ణా ఎక్స్‌ప్రెస్‌కి వెళ్ళి స్టేషన్ నుంచి టికెట్ మరచిపోయానని ఫోన్ చేసారు. సమయానికి అబ్బాయి ఇంట్లో ఉన్నాడు కాబట్టి వచ్చి మీకు టికెట్ అందించాడు. మరోసారి మళ్ళీ ఇదే క్రిష్ణా ఎక్స్‌ప్రెస్‌లో ఆఫీసుకు సంబంధించిన మీటింగ్ అని హైదరాబాదు ముందురోజు రాత్రికే చేరితే మంచిదని వెళ్ళి అక్కడ నుండి అసలు కావలసిన ఫైలే మర్చిపోయానని ఫోన్ చేసారు. మళ్ళీ పాపం అబ్బాయే తన ఆఫీసుకి సెలవు పెట్టి మరీ హైదరాబాదు వచ్చి మీకు ఆ ఫైలు ఇచ్చి వచ్చాడు. అసలు ఆ క్రిష్ణా ఎక్స్‌ప్రెస్‌కి మీకు సఖ్యత కుదిరినట్లు లేదు.

ఈసారి విలువైన నగతో అదే రైలుకి బయలుదేరుతున్నారు. నాకెందుకో భయంగా ఉంది. ఏదైనా అటూ ఇటూ అయితే ఇంకేమైనా ఉందా?" అన్నది సుశీలమ్మ తను చేసిన పప్పన్నం బాక్సు ఆయన చేతికి అందిస్తూ.

"మళ్ళీ మొదలుపెట్టావా సోది? నువ్వు పదరా!" అంటూ స్కూటర్ వెనుక ఎక్కి కూర్చున్నాడు హనుమంతరావు.

పదకొండు గంటలు అయ్యేసరికి నగలషాపు దగ్గర తండ్రిని దింపి జాగ్రత్తలు మరీ మరీ చెప్పి తన ఆఫీసుకి వెళ్ళిపోయాడు మధు.

హనుమంతరావును చూడగానే గతుక్కుమన్నాడు ఆ షాపు యజమాని. "వర్క్‌షాపులో నెక్లెస్ పాలిష్ అవుతున్నది సార్! కాసేపట్లో వచ్చేస్తుంది! అయినా నేను రమ్మన్నది పన్నెండు

గంటలకి కదా సార్! మీరేమో అప్పుడే వచ్చేసారు" అన్నాడు పేలవంగా నవ్వుతూ.

నాయనా! నా ముందు జాగ్రత్త నాది. నీవు ఎంత త్వరగా నన్ను పంపిస్తే అంత మేలు చేసినట్లు, నాకు వేరే పనేం లేదు ఇది తప్ప. కనుక ఇక్కడే కూర్చుంటా నీకేమైనా అభ్యంతరమా?" అంటూ కుర్చీలో కూలబడి అక్కడున్న పేపరు చదవడం మొదలుపెట్టాడు.

సమయం గడిచిపోతున్నది. హనుమంతరావు పేపరులో అవసర అనవసర వార్తలన్నీ ఒకటికి రెండుసార్లు చదివేయడం కూడా అయిపోయింది. అతనికి ఆదుర్దా కాస్త కాస్తగా ఎక్కువ కావడం, షాపు యజమాని బుర్ర తినడం కూడా మొదలైయింది.

"ఇవాళ నా కొంప ముంచేట్టున్నావు కదయ్యా! మా బాసు నీకు గట్టిగా చెప్పాడుట కదా పన్నెండు గంటలకల్లా నెక్లెస్ ఇవ్వాలని? నేను అవతల రైలుకెళ్ళొద్దా?" సమయానికి చేసి ఇవ్వలేని వాడివి ఆర్డరు ఎందుకు తీసుకున్నావు? నీకేమి! హాయిగా ఫాను కింద కూర్చొని ఇదుగో వస్తుంది అదిగో వస్తుంది అని కబుర్లు చెబుతుంటావు. రైలుకి అందుకోలేకపోయానంటే నేను పడే మాటలు ఎలా ఉంటాయో నీకేం తెలుస్తుంది?" లాంటి మాటలతో క్షణం ఆగకుండా అతన్ని కడిగేస్తున్నాడు.

అతను స్పృహ తప్పి పడిపోవటానికి సిద్ధంగా ఉండగా ఎట్టకేలకు ఒంటిగంట ప్రాంతంలో ఒకతను నెక్లెస్ తీసుకువచ్చాడు. దానిని ధర్మకాటా వేసి బిల్లు వ్రాసి ఇస్తున్నంతసేపూ మాటి మాటికి వాచీ చూసుకుంటూ హనుమంతరావు పూనకం వచ్చిన వాడిలా ఊగిపోతూనే ఉన్నాడు. చివరికి ఎలాగో నగ డెలివరీ తీసుకొని హుటాహుటిన ఆటోలో రైల్వేస్టేషన్‌కు బయలుదేరాడు.

"టికెట్ ప్లీజ్" అని వచ్చి నిలుచున్నాడు టి.సి.
తన పర్సులో జాగ్రత్తగా పెట్టుకున్న టికెట్ తీసి అతనికిచ్చాడు.
అది చూస్తూనే "ఇదేమిటి?" అన్నాడు టి.సి. ఆశ్చర్యంగా.
"ఏమైయింది?" అడిగాడు హనుమంతరావు అంతే ఆశ్చర్యంగా.

స్టేషన్‌కి చేరేసరికి క్రిష్ణా ఎక్స్‌ప్రెస్ బయలుదేరుటకు సిద్ధంగా ఉన్నదన్న అనౌన్స్‌మెంట్ వినబడుతోంది. హనుమంతరావు హడావిడిగా బ్రిడ్జీ ఎక్కుతున్నాడు. ఈ లోగా సెల్ మ్రోగింది. భార్య స్వరం "ఏమండీ! ఎక్కడున్నారు? నెక్లెస్ తీసుకున్నారా? జాగ్రత్తగా పెట్టుకున్నారా? రైలు ఎక్కారా? హడావిడి పడకుండా జాగ్రత్తగా వెళ్ళండి" అంటున్నది. అంతా సవ్యంగానే ఉంది, రైలెక్కుతున్నా, నేనేమీ హడావిడి పడటం లేదు, తరువాత ఫోన్ చేస్తా" అంటూ ఫోన్ కట్ చేసాడే కాని అతనిలోపల అలజడి, హడావిడి ఎక్కువగానే ఉంది.

"అయ్యో! రైలెక్కగలనా? బ్రిడ్జి దిగేలోపు బయలుదేరుతుందేమో! అనుకుంటూ రైలు దగ్గరకు వచ్చి ఎ.సి.చెయిర్‌కార్ వెతుక్కొని హడావిడిగా అందులో ఎక్కి "హమ్మయ్యా!" అనుకున్నాడు. అతను ఎక్కి లోపలకు వెళ్ళగానే కృష్ణాఎక్స్‌ప్రెస్ బయలుదేరింది.

కూర్చోగానే మళ్ళీ సెల్ మ్రోగింది. ఈసారి వరంగల్ నుండి సహోద్యోగి దామోదరం. "సార్ హనుమంతరావుగారు రైలెక్కారా? నెక్లెస్ జాగ్రత్తగా పట్టుకురండి. నేను సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో మిమ్మల్ని రిసీవ్ చేసుకోవడానికి వరంగల్ స్టేషన్‌కి వస్తా" అన్నాడు. రైలు ఊపందుకుంది.

"మీ అందరి పని బావుందయ్యా! హాయిగా పెళ్ళికెళ్ళి ఎంజాయ్ చేస్తున్నారు. నేనేమో ఇక్కడ పరుగులు తీస్తున్నాను" అన్నాడు హనుమంతరావు.

"ఎంజాయ్‌మెంటా! పిండాకూడా! ఆ బాసు భయంకరుడు మమ్మల్ని వేయించుకుతింటున్నాడు సార్! స్టాఫ్ అందరం ప్రొద్దుట్నుంచీ గాడిదచాకిరీ చెయ్యలేక చస్తున్నాం! పెన్ను తప్పితే మరే బరువూ మొయ్యలేని ఆ అకౌంటెంట్ బాబూరావు తట్టలు బుట్టలు మొయ్యలేక స్పృహ తప్పినంత పనైయింది. పోకిల్లారాయుడులా తిరిగే శ్యామలరావు బాసు కారుకి డ్రైవర్‌గా మారిపోయి వాళ్ళ బంధువులందరినీ అటూ ఇటూ చేరవేస్తూ, తన కోపాన్ని దాచుకోలేక ప్రదర్శించలేక శూన్యంలోకి కసిగా చూస్తూ అప్పుడప్పుడు తన చెంప మీద తనే కొట్టుకుంటూ అదోలా అయిపోయాడు. నేనేమో వచ్చిన బంధువులను, స్నేహితులను హోటల్ రూములలో దిగబెట్టడం వాళ్ళకు కావలసిన ఏర్పాట్లు చూడటం. ఎక్కడ ఏ కాస్త పొరపాటు జరిగినా ప్రశాంతంగా నవ్వుతూ మరీ విపరీతంగా తిడుతున్నాడు సార్! ఆ యమకింకరుడు!" అని చెప్పుకపోతున్నాడు.

రైలు ఏదో స్టేషన్లో ఆగి మళ్ళీ వెళుతోంది.

"అతనంతేనయ్యా ఏం చేస్తాం ఓపిక పట్టండి! అన్నట్లు రంగాచారిగారు ఏం చేస్తున్నారు?" అడిగాడు హనుమంతరావు.

"నేను చెప్పడమెందుకు? ఇదుగో ఆయనే వస్తున్నారు ఫోను ఇస్తున్నాను మాట్లాడండి" అన్నాడు దామోదరం.

"రంగాచారిగారు! నేను హనుమంతరావుని! మీరేం చేస్తున్నారు? మిమ్మల్నైనా సుఖంగా ఉండనిస్తున్నాడా?" అడిగాడు.

వెంటనే అందుకున్నాడు రంగాచారి. "హనుమంతరావు గారూ! మీరు నేను ఆ బాసు ఒకటే వయసువాళ్ళము కదా? ఆ విలువ కూడా ఇవ్వకుండా చంపు తింటున్నాడు సార్ ఆ త్రాష్టుడు. కేటరింగ్‌కి ఇస్తే ఖర్చు ఎక్కువట, అందుకని వంట ఏర్పాటు చేసాడు. నన్ను వంట వాళ్ళకప్ప చెప్పాడు. వాళ్ళతో వేగలేక నాకు నోరు, కాళ్ళు పడిపోయేట్లున్నాయ్! వీడు తప్పక నరకానికే పోతాడు హనుమంతరావుగారూ! అంటూ కాస్త ఆవేశాన్ని తమాయించుకొని "నా సంగతి సరే! మీ విషయం ఏమిటి? ఏడున్నరకే ముహూర్తం, ఆరు గంటలకల్లా వాళ్ళమ్మాయికి అలంకారం చేస్తారుట. ఎన్ని నగలున్నా మీరు తెచ్చే నక్లెస్ చాలా ముఖ్యమట, అసలే మీది కాస్త హడావిడి ఎక్కువగా పడే స్వభావం, జాగ్రత్త! ఆ నెక్లెస్ ఆరుగంటలకల్లా తెచ్చి వాడి ముఖాన కొట్టండి. లేకపోతే చిరునవ్వు నవ్వుతూనే పిచ్చి తిట్లు తిడతాడు సుంత".



"అదేమిటి రంగాచారిగారు! మీరూ హడావిడి అంటారు!, అసలు ఆ హడావిడి పడబట్టే తెలుసా ఇవాళ పనులన్నీ ముగించుకొని ఇదుగో ఈ కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో ఎక్కగలిగింది. ఐదు గంటలకల్లా వరంగల్ వచ్చేస్తాగా! మీరే చూడండి" అని ఫోన్ కట్ చేస్తుండగానే "టికెట్ ప్లీజ్" అని వచ్చి నిలుచున్నాడు టి.సి.

తన పర్సులో జాగ్రత్తగా పెట్టుకున్న టికెట్ తీసి అతనికిచ్చాడు.

అది చూస్తూనే "ఇదేమిటి?" అన్నాడు టి.సి. ఆశ్చర్యంగా.

"ఏమైయింది?" అడిగాడు హనుమంతరావు అంతే ఆశ్చర్యంగా.

"ఇది తిరుపతి వెళ్ళే క్రిష్ణా సార్! మీరు వరంగల్ టికెట్‌తో ఇందులో ఎక్కారేమిటి?" అన్నాడు.

హనుమంతరావుకి తనముందే పెద్ద బాంబు పేలినట్లనిపించింది. కళ్ళు బయర్లు కమ్మాయి. అంతా మసక మసకగా ఉంది. కాసేపటికి కాస్త కాస్త టి.సి. ముఖం కనబడుతోంది. అతను ఏదో లీలగా మాట్లాడుతున్నట్లు, "రెండు క్రిష్ణా ఎక్స్‌ప్రెస్‌లూ ఇంచుమించు ఒకే టైములో విజయవాడ వస్తాయి కదా! హడావిడిలో ఈ ట్రైను ఎక్కినట్లున్నారు. ఇంక కాసేపట్లో తెనాలి వస్తుంది. అక్కడ దిగండి" అంటూ ఏదేదో చెబుతున్నాడు.

కొద్ది కొద్దిగా స్పృహలోకి వస్తున్న హనుమంతరావుకి టి.సి. ముఖంలో చిరునవ్వు నవ్వుతూ బాస్ కనబడుతున్నాడు.